# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

VC NEWS

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ అక్టోబర్ 22 మంగళవారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 93

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

## హిందూదేవాలయాలపై దాడులు దుర్మార్గం




# విద్రోహులపై కఠిన వైఖరే

**పోలీస్ ఉద్యోగమంటే భావోద్వేగంతో కూడిన బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మెరుగైన జీవితం, జీతాన్ని కాదనుకొని ఐఐటీల్లో చదివిన, ఎంటెక్ పూర్తి చేసిన ఎంతోమంది యువత పోలీసు శాఖలో చేరటం గొప్ప పరిణామమని పేర్కొన్నారు.**

- బాధితులకు మాత్రమే ఫ్రెండ్లీ పోలీసింగ్
- అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్'
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- అమరులైన పోలీసుల కుటుంబాలకు పరిహారం పెంచుతున్నట్లు ప్రకటన

హైదరాబాద్: పోలీస్ ఉద్యోగమంటే భావోద్వేగంతో కూడిన బాధ్యత అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మెరుగైన జీవితం, జీతాన్ని కాదనుకొని ఐఐటీల్లో చదివిన, ఎంటెక్ పూర్తి చేసిన ఎంతోమంది యువత పోలీసు శాఖలో చేరటం గొప్ప పరిణామమని పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా సోమవారం హైదరాబాద్ గోషామహల్ పోలీస్ శిక్షణ కేంద్రంలో అమరవీరుల స్తూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి ఆయన నివాళులర్పించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం సీఎం మాట్లాడారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరగాలన్నా శాంతిభద్రతలు కీలకమని అన్నారు. శాంతియుత వాతావరణాన్ని కలుషితం చేసేలా ప్రజల మధ్య వైషమ్యాలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడేవారి విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఇటీవల కుమ్మరిగూడ ముత్యాలమ్మ గుడిలో జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ ప్రజల్లో విభేదాలను సృష్టించేందుకు యత్నించే సంఘ విద్రోహ శక్తులను నియంత్రించటంలో పోలీసులకు ప్రభుత్వ సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కేవలం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు మాత్రమేనని, నేరగాళ్ల విషయంలో కఠిన వైఖరి అవలంబించాలని స్పష్టం చేశారు. విధి నిర్వహణలో అమరులైన పోలీసుల కుటుంబాలకు పరిహారం పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇటీవల మరణించిన విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ రాజీవ్ రతన్ కుమారుడికి గ్రేడ్–2 మున్సిపల్ కమిషనర్, మరో అధికారి కుమారుడిని డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించినట్లు గుర్తుచేశారు. దేశానికే తెలంగాణ పోలీసులు ఆదర్శమన్నారు. టీఎస్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పనితీరును కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రశంసించారన్నారు. సైబర్ నేరాలు పెరగడంపై ఆందోళన వెలిబుచ్చారు. రాష్ట్రంలో పదేళ్లుగా మత్తుపదార్థాల సరఫరా, వినియోగం పెరిగిందన్నారు. యువతను బానిసలుగా మారుస్తున్న డ్రగ్స్‌ను కట్టడి చేసేందుకు డీజీ స్థాయి అధికారిని నియమించనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, నిబంధనలను ఉల్లంఘించేవారిని కట్టడి చేసేందుకు కృత్రిమ మేధ(ఏఐ)ను వినియోగించుకోవాలని డీజీపీ, నగర సీపీలను ముఖ్యమంత్రి ఆదేశించారు. హోంగార్డు నుంచి డీజీపీ పిల్లల వరకూ ఒకేచోట చదువుకొనేలా అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్' ప్రారంభిస్తున్నట్లు చెప్పారు.

**అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి. చిత్రంలో నగర సీపీ సీవీ ఆనంద్, డీజీపీ జితేందర్**

అమరుల కుటుంబాలను ఆదుకునేలా..

శాంతిభద్రతల పరిరక్షణలో భాగమై విధినిర్వహణలో మరణించిన, శాశ్వత అంగవైకల్యం సంభవించిన సందర్భాల్లో బాధిత కుటుంబాలకు పరిహారం భారీగా పెంచుతున్నట్లు సీఎం ప్రకటించారు. అమరులైన కానిస్టేబుల్, హెడ్‌కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి, ఎస్సై, సీఐలైతే రూ.1.25 కోట్లు, డీఎస్పీ, ఏఎస్పీలైతే రూ.1.50 కోట్లు, ఎస్పీ, ఐపీఎస్‌ల కుటుంబాలకు రూ.2 కోట్లు, శాశ్వత అంగవైకల్యం పొందిన సందర్భాల్లో కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.50 లక్షలు, ఎస్సై, సీఐ, డీఎస్పీలకు రూ.60 లక్షలు, ఐపీఎస్‌లు, ఎస్పీల కుటుంబాలకు రూ.కోటి చొప్పున అందజేస్తామన్నారు. డీజీపీ డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలర్పించినవారి త్యాగాలను స్మరించుకోవటం మన బాధ్యతని అన్నారు. ఈ ఏడాది విధినిర్వహణలో దేశవ్యాప్తంగా 214 మంది పోలీసులు అమరులయ్యారని పేర్కొన్నారు. తెలంగాణకు చెందిన ఒక పోలీసు అధికారి ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. ఇప్పటివరకు సైబర్ నేరగాళ్లు కాజేసిన సొమ్ములో రూ.150 కోట్లు రీఫండ్ చేశామన్నారు. కార్యక్రమంలో నగర సీపీ సీవీ ఆనంద్, టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, అదనపు డీజీ మహేశ్ భగవత్, మల్టీజోన్ ఐజీ సత్యనారాయణ, ఐపీఎస్ అధికారులు, విశ్రాంత ఐపీఎస్‌లు పాల్గొన్నారు.

టీజీఎస్‌పీ 15వ బెటాలియన్ గ్రేహౌండ్స్ విభాగంలో జూనియర్ కమాండో ఆది ప్రవీణ్ గత ఫిబ్రవరిలో జయశంకర్ జిల్లాలో కూంబింగ్ చేస్తూ విద్యుదాఘాతంతో ప్రాణాలు కోల్పోయారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినం కార్యక్రమానికి ప్రవీణ్ సతీమణి రాథోడ్ లత, కుమారులు హర్ష, వివాన్ రాగా.. వారితో సీఎం రేవంత్‌రెడ్డి కొద్దిసేపు మాట్లాడారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు.

**పోలీస్ పాఠశాలకు సీఎం భూమిపూజ**

హైదరాబాద్, నార్సింగి–న్యూస్‌టుడే: పోలీసులు, ఇతర యూనిఫాం సర్వీసు ఉద్యోగుల పిల్లల కోసం ఏర్పాటు చేయనున్న 'యంగ్ ఇండియా పోలీస్ స్కూల్' భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం భూమిపూజ చేశారు. హైదరాబాద్ శివారు గండిపేట మండలం మంచిరేవులలోని గ్రేహౌండ్స్ క్యాంపస్‌లో 50 ఎకరాల్లో ఈ పాఠశాల నిర్మించనున్నారు. సోమవారం సాయంత్రం క్యాంప్‌లో రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌లో స్థానికులకు ప్రభుత్వం 15 శాతం సీట్లు కేటాయిస్తుందని శ్రీధర్‌బాబు ప్రకటించారు. అంతకుముందు భాజపా ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ స్కూల్‌లో స్థానికులకు 10 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరగా మంత్రి స్పందించారు. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, గ్రేహౌండ్స్ అదనపు డీజీ స్టీఫెన్ రవీంద్ర, శాంతిభద్రతల అదనపు డీజీ మహేశ్ భగవత్ పాల్గొన్నారు.

## బండి, రేవంత్ ఇద్దరూ దోస్తులే




**హైదరాబాద్:** గ్రూప్–1 నియామకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ చివరి వరకు పోరాడుతామని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. జీవో 29, జీవో 46 తప్పని హైకోర్టులో రుజువు చేయిస్తామని, సమర్థవంతమైన న్యాయవాదితో వాదనలు వినిపిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. గ్రూప్–1 అభ్యర్థుల తరపున తమ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రవణ్.. పది మంది గ్రూప్–1 అభ్యర్థులతో కలిసి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమ పిటిషన్ తరపున కపిల్ సిబల్ బలమైన వాదనలు వినిపించారు. పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించలేదు. ఇవాళ పరీక్ష ఉంది కాబట్టి.. ఈ సమయంలో ఆపడం కరెక్ట్ కాదు. గ్రూప్–1 అభ్యర్థులు దాఖలు చేసిన రిట్ పిటిషన్ మీద హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ఫలితాలను ప్రకటించొద్దని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. త్వరగా విచారణ జరిపి న్యాయం చేయాలని కూడా సుప్రీంకోర్టు చెప్పిందని కేటీఆర్ తెలిపారు.

కేసీఆర్ నాయకత్వంలో జీవో 55 తీసుకొచ్చాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులకు న్యాయం జరగాలని జీవో 55 తెచ్చాం. ఓపెన్ కోటాలో కూడా రిజర్వ్‌డ్ వారికి అవకాశం కల్పించే విధంగా జీవో 55 తీసుకొచ్చాం. జీవో 29పై తాము జూన్, జులై నుంచి మొత్తుకుంటున్నాం. శాసనసభలో హరీశ్‌రావు మాట్లాడారు. ప్రెస్‌మీట్ పెట్టి ఆర్ఎస్పీ, దాసోజు శ్రవణ్ పలుమార్లు హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూర్ఖపు వైఖరి వల్ల గందరగోళాల మధ్య పరీక్ష నిర్వహించారని కేటీఆర్ ధ్వజమెత్తారు. 63 పోస్టులకు 30 వేల మంది పోటీ పడుతున్నారు. వారం రోజుల పాటు పరీక్షలు రాయాలి. మనసులో ఎంతో ప్రశాంతత ఉండాలి. కానీ ఈ ప్రభుత్వం వారిని హింసించింది. కోర్టులో కేసు ఉంది.. తెగేదాకా ఆగండి అంటే కూడా కనికరించలేదు. జీవో 29 రాజ్యాంగ విరుద్ధమని చెప్పారు. కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలుగు అకాడమీ పుస్తకాలు ప్రామాణికం కాదంటే మేం ఎక్కడ చావాలి అని అడిగారు. పరీక్షలు ఎలా రాయాలని అడిగారు. కొంచెం వాయిదా వేయండని అడిగారు. ధర్నాలు, దరఖాస్తులు పెట్టుకున్నారు. కానీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. బలహీన వర్గాలను అణిచివేస్తోంది. జీవో 55కి తూట్లు పొడిచింది. తెలంగాణేతర పిల్లలకు ప్రయోజనం చేకూర్చేలా వ్యవహరిస్తోంది. హైకోర్టులో కూడా గ్రూప్–1 అభ్యర్థుల తరపున కొట్లాడుతాం. టాప్ లాయర్‌ను తీసుకొస్తామని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిందే నిరుద్యోగులు.

## మనదేశంలో ఓ మాదిరిగా.. వారి దేశంలో మరోమాదిరి

అందుకే దౌత్యవేత్తలను కెనడా నుంచి రప్పించాం

కెనడా తీరుపై అసహనం వ్యక్తం చేసిన మంత్రి జైశంకర్



2లో

## గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం




మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ

2లో

యధాతథంగా గ్రూప్ పరీక్షల నిర్వహణ

## కోర్టు ఉత్తర్వు అమలు ఉద్దేశమే సర్కారుకు లేదు



హైదరాబాద్: ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలల్లో ఏఐసీటీఈ, జేఎన్‌టీయూ ఆమోదించిన సీట్ల పెంపునకు ప్రభుత్వం అనుమతించాలని, ఆ సీట్ల భర్తీకి మాప్–అప్ కౌన్సెలింగ్ నిర్వహించాలంటూ గత నెల 9న తాము ఇచ్చిన ఉత్తర్వులను అమలుచేసే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నట్లు లేదని హైకోర్టు వ్యాఖ్యానించింది. ఈ కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన అప్పీలును సుప్రీంకోర్టు కొట్టివేసినా, మరోసారి దాఖలుచేసిన రివ్యూ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు రాకపోయినా, తమ ఉత్తర్వులను అమలు చేయకపోవడాన్ని తప్పుపట్టింది. మరో రాజకీయ పార్టీకి చెందిన యాజమాన్యాలు అయినందునే ఆయా కళాశాలల్లో పెరిగిన సీట్లకు అనుమతించడంలేదన్నట్లుగా కనిపిస్తోందని ఆక్షేపించింది. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం ఈ నెల 23తో సీట్ల భర్తీ ప్రక్రియ ముగిసిపోతున్నందున..ఆ తరువాత కాలేజీలకు అనుకూలంగా ఉత్తర్వులు ఇచ్చినా ప్రయోజనం ఉండదని పేర్కొంటూ..ఏఐసీటీఈ అనుమతించిన సీట్లను భర్తీ చేసుకోవడానికి ఆయా కళాశాలలకు అనుమతించింది.

సీట్ల భర్తీ ప్రక్రియలో ఎలాంటి క్యాపిటేషన్ ఫీజు వసూలు చేయరాదని కళాశాలలను ఆదేశించింది. కోర్టు ధిక్కరణ కింద ఎందుకు శిక్ష విధించరాదో వివరణ ఇవ్వాలంటూ ఉన్నత విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఎ.శ్రీదేవసేన,

ఉన్నత విద్యాశాఖ కన్వీనర్ శ్రీరాం వెంకటేశ్, టీజీఈఏపీసెట్ కన్వీనర్ డాక్టర్ బి.డీన్‌కుమార్‌లకు నోటీసులు జారీ చేస్తూ విచారణను వాయిదా వేసింది.




## గ్రూప్1 మెయిన్స్‌కు 72.4 శాతం హాజరు

హైదరాబాద్: గ్రూప్1 మెయిన్స్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. వరుసగా వారం పాటు జరిగే ఈ పరీక్షల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జనరల్ ఇంగ్లిష్ (క్వాలిఫయింగ్ టెస్ట్) పరీక్ష జరిగింది. అభ్యర్థులు, నిరుద్యోగుల ఆందోళనల నేపథ్యంలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లోని 46 పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచే అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతించారు. 1.30 గంటలకు కేంద్రాలను మూసివేశారు. ఆలస్యంగా వచ్చినవారిని పరీక్షా కేంద్రంలోనికి అనుమతించలేదు. ఒకచోట నిమిషం ఆలస్యంగా పరీక్షా కేంద్రానికి చేరుకున్న అభ్యర్థిని లోపలికి అనుమతించకపోవడంతో.. ఆ అభ్యర్థి ప్రహరీగోడ దూకివెళ్లాడు. కానీ పోలీసులు వెంబడించి పట్టుకుని.. బయటికి పంపించేశారు.

**తెలంగాణలో 563 పోస్టుల కోసం నిర్వహిస్తున్న గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తొలిరోజు మెయిన్స్ పరీక్ష ముగిసింది. జంట నగరాల పరిధిలో భారీగా పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయటంతో అభ్యర్థులు ఎక్కువ మంది ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పలు చోట్ల అభ్యర్థులు ఆలస్యంగా రావడంతో అధికారులు వెనక్కి పంపారు. మెయిన్స్ పరీక్షలు ఈ నెల 27 వరకు జరగనున్నాయి.**

# నేటికీ అందని వరదసాయం



## నిర్లక్ష్యంగా ప్రభుత్వం తీరు

### సిపిఐ ఆధ్వర్యంలో బాధితుల ఆందోళన

**విజయవాడ:** కృష్ణా నది వరదల వలన నష్టపోయిన వేల కుటుంబాలకు ఇప్పటికీ ప్రభుత్వం నుండి అందాల్సిన పరిహారం అందలేదని బాధితులు వాపోయారు. విజయవాడ 17, 18, 20, 21 డివిజన్‌లలోని రాణీగారితోట, కృష్ణలంక పరిధిలోని తారకరామానగర్, భూపేష్‌గుప్తా నగర్, గీతానగర్, రణదివేనగర్ ప్రాంతాల్లో బాధితులు ఆందోళనకు దిగారు. ఈ విషయమై విజయవాడలోని సెంట్రల్ యం.ఆర్.ఓ కార్యాలయం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో బాధితులతో కలిసి సోమవారం నిరసన ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ రిటైనింగ్‌వాల్ నిర్మాణం జరిగినా ఈ ప్రాంతంలోని కుటుంబాల్లో వరద వలన విషాదం మిగిలిందన్నారు. కట్టు బట్టలతో రోడ్లపైకి చేరి, పునరావాస కేంద్రాల్లో తలదాచుకోవాల్సి వచ్చిందని చెప్పారు. సుమారు 5 రోజులు వరద నీటిలో ఈ ప్రాంత ప్రజల ఇండ్లు మునిగి ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వరదల్లో నష్టపోయిన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని, ఆఖరి కుటుంబానికి నష్టపరిహారం అందిచేంత వరకు కఅషి చేస్తామని చెప్పారనీ? కానీ ఈ ప్రాంతాల్లో సగానికి పైగా బాధితులకు పరిహారం అందలేదు అని తెలిపారు. ఇప్పటికే అనేక పర్యాయాలు అధికారులకు, సచివాలయాల్లో అర్జీలు పెట్టుకుని ఉన్నారని, అనేకసార్లు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ వారికి ఇప్పటికీ న్యాయం జరగలేదు అని వివరించారు. నెలలు గడుస్తున్నా బాధితులకు పరిహారం అందకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం నిర్వహించిన ఎన్యూమరేషన్‌లో అనేక లోపాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా తోపుడు బండ్లు, కిరాణా షాపులు, చిరు వ్యాపారులకు, వాహనాలకు నష్టపరిహారం అందాల్సి ఉందని చెప్పారు. అనేక మంది దాతలు ఉదారంగా బాధితుల కోసం ప్రభుత్వానికి వందల కోట్లు డబ్బు అందించారు అని, ప్రభుత్వం ప్రచార ఆర్భాట కార్యక్రమాలే తప్ప ప్రజలకు, బాధితులకు అండగా నిలిచి బాధితులందరినీ ఆదుకునే ప్రయత్నం చేయడం లేదు అని అసహనాన్ని వ్యక్తం చేశారు. రెండు నెలలైనా పరిహారం అందని వారికి ఇప్పటికీ న్యాయం జరగలేదన్నారు.10 రోజులకు పైగా వరదల వలన పనులు నష్టపోయారనీ, ఇప్పుడు ప్రభుత్వ నష్టపరిహారం కోసం పనులు మానుకుని తిరుగుతున్నారు అని తెలిపారు. బ్యాంక్ లింక్, ఆధార ఈకెవైసి, మ్యాపింగ్ వంటి సాకులు చూపించి బాధితులకు పరిహారం అందించకుండా తప్పించుకుంటున్నారని ఆరోపించారు. సగంమందికి పైగా ఆశతో ప్రభుత్వం తమను ఆదుకుంటుందని ఎదురుచూస్తున్నారు? కానీ ప్రభుత్వం వారు నిర్ణయించు కున్న వారికే పరిహారం అందిస్తున్నారు తప్ప బాధితుల గోడు వినడం లేదు అని ధ్వజమెత్తారు. క్షేత్రస్థాయిలో సర్వే జరిపి పరిహారం అందని వారికి కచ్చితంగా అందించేలా చూడాలని కోరారు. ఇప్పటి వరకు గుర్తించిన లబ్దిదారులలో ఎంతమందికి పరిహారం అందించారు ? ఇంకెంతమందికి అందించాలి ? పూర్తి స్థాయి సమాచారాన్ని పబ్లిక్ డొమైన్‌లో ఉంచాలి అని కోరారు. ఇప్పటికీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న బాధితులకు సరైన రీతిలో స్పందించి వారికి ఎందుకు పరిహారం అందలేదో తెలిపి తక్షణమే వారికి వరద పరిహారం అందించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆటోల రిపేర్లకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం ఏమాత్రం సరిపోవడం లేదన్నారు. సుమారు 50 వేల రూపాయలు రిపేర్లకు ఖర్చు అవుతున్నదని తెలిపారు. వాహన దారులకు ఇచ్చే పరిహారం పెంచాలన్నారు. ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందనివారికి పరిహారం అందించేందుకు అవసరమైతే మళ్లీ రీ సర్వే చేయించాలన్నారు. అర్హులైన అనేక కుటుంబాలకు పరిహారం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

అనంతరం సెంట్రల్ డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం,
బాధితుల అర్జీలు అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.కృష్ణ, నగర నాయకులు, టి.చంద్రశేఖర్, కోరాడ రమణ, ఎన్.నాగేశ్వరరావు, వై.కృష్ణ, కోటి రెడ్డి, ఆదామ్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూదేవాలయాలపై దాడులు దుర్మార్గం

హైదరాబాద్: హిందూ దేవాలయాల మీద కొంతమంది దాడి చేస్తున్నారని.. దీనిపై ప్రభుత్వం నిమ్మకునీరెతినట్లు వ్యవహరిస్తోందని ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి ఘటనలు ఉపేక్షించడం సరికాదన్నారు. సోమవారం ఉదయం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కలిసిన బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు.. ముత్యాలమ్మ గుడిపై జరిగిన దాడి ఘటనపై ఫిర్యాదు చేశారు. అనంతరం నేతలు రాజ్‌భవన్ వద్ద మీడియాతో మాట్లాడారు. ముత్యాలమ్మ గుడి మీద దాడి చేస్తే నిందితుడిని పిచ్చోడని ముద్ర వేసి వదిలేసే ప్రయత్నం చేశారని ఈటల మండిపడ్డారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా కొంతమంది చేస్తున్నారన్నారు.
శాంతియుతంగా ర్యాలీ తీస్తుంటే పోలీసులు దుర్మార్గంగా లాఠీ ఛార్జ్ చేసి అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రదాడులకు నగరంలో ఎంతో మంది బలయ్యారన్నారు. మళ్లీ అలాంటి దాడులకే దుర్మార్గులు కుట్ర చేస్తున్నారని.. నిందితులను కఠినంగా శిక్షించాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు.
ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకునేలా ప్రభుత్వానికి సూచించాలని గవర్నర్‌ను కోరామన్నారు. పోలీసులే మఫ్టీలో రెచ్చగొట్టి ర్యాలీలో దాడులు, లాఠీఛార్జ్ జరిగేలా చేశారని ఎంపీ ఈటల రాజేందర్ ఆరోపించారు. హిందూ దేవాలయాల మీద దాడి జరిగితే సీఎం రేవంత్ ఇంత వరకు ఖండించలేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజాం నిరంకుశ పాలన రాష్ట్రంలో కొనసాగుతోందన్నారు. హిందూ దేవాలయాల మీద దాడి చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. నిందితుల మీద ప్రభుత్వం కేసు పెట్టకుండా ఏం చేస్తోందని ప్రశ్నించారు. వంద మంది నగరంలో దాడులకు కుట్ర చేసినట్లు తెలుస్తోందని.. రాష్ట్ర ఇంటిలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తోందని నిలదీశారు. 'దేవాలయాల మీద దాడి మా తల్లి మీద దాడిలా భావిస్తాం... తిప్పికొడతాం' అని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. గవర్నర్‌ను కలిసిన అనంతరం బీజేపీ బృందం డీజీపీ ఆఫీసుకు బయలుదేరింది. గవర్నర్ కార్యాలయం నుంచి డీజీపీ ఆఫీస్‌కు ఒకే కారులో ఎంపీలు రఘునందన్ రావు, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర రెడ్డి, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు వెళ్లారు. ఈ సందర్భంగా నేతలున్న కారును ఎంపీ రఘునందన్ రావు స్వయంగా నడిపారు. కాసేపటికే డీజీపీ కార్యాలయానికి చేరుకున్న తెలంగాణ బీజేపీ ఎమ్మెల్యేలు, ఎంపీల బృందం.. డీజీపీ జితేందర్‌ను కలిశారు. ముత్యాలమ్మ గుడి ఇష్యూ, హిందూ సంఘాల లాఠీఛార్జ్ అక్రమ కేసులపై ఫిర్యాదు చేశారు. బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.

# మనదేశంలో ఓ మాదరిగా..వారి దేశంలో మరోమాదిరి



న్యూఢిల్లీ:భారత దౌత్యవేత్తలపై కెనడా ప్రభుత్వ చర్యలతో ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు క్షీణించిన క్రమంలో..తాజా పరిణామాలపై భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ స్పందించారు. పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరిందని.. అందుకే మన హైకమిషనర్‌తో పాటు దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించామని చెప్పారు. ఓ జాతీయ వార్తా ఛానెల్ నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆయన.. ఆ దేశంతో సంబంధాలను ప్రస్తుతం అంచనా వేయడం కష్టమేనన్నారు. 'పోలీసు విచారణలో భారత హైకమిషనర్ పాల్గొనాలని కెనడా కోరింది. అందుకే మన హైకమిషనర్‌తోపాటు దౌత్యవేత్తలను ఉపసంహరించుకోవడాన్ని ఎంచుకున్నాం. దౌత్యవేత్తల సంక్షేమం, భద్రతకు సంబంధించి కెనడాలో ఏం జరుగుతుందనే విషయాలను తెలుసుకోవడం కెనడాకు ఇబ్బంది కరంగా మారినట్లు కనిపిస్తోంది. అదే భారత్‌లో.. కెనడా దౌత్యవేత్తలు మాత్రం మన సైన్యం, పోలీసుల సమాచారాన్ని స్వేచ్ఛగా సేకరించడం, నిర్దేశిత పౌరులను కెనడాలో అడ్డుకునేందుకు మాత్రం ఎటువంటి చర్యలుండవు ' అని కెనడా తీరుపై జైశంకర్ మండిపడ్డారు. 'అక్కడా, ఇక్కడా వారి తీరు భిన్నంగా ఉంది. భారత్‌కు చెందిన నేతలు, దౌత్యవేత్తలను మీ పౌరులు బహిరంగంగా బెదిరిస్తున్నారు అని మనం చెబితే.. వాక్ స్వాతంత్య్రం అంటారు. భారత హైకమిషనర్‌ను బెదిరించినా భావ ప్రకటనా స్వేచ్ఛ కింద పరిగణించాలని అంటున్నారు. అదే భారత్‌లోని కెనడా దౌత్యవేత్త సౌత్‌బ్లాక్ నుంచి కోపంతో బయటకు వచ్చారని ఓ భారత జర్నలిస్టు పేర్కొంటే మాత్రం.. విదేశీ వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. వారి దేశంలో ఒక మాదిరిగా వ్యవహరిస్తాం. విదేశాల్లో అవి మీకు వర్తించవు అని అంటున్నారు. ఇదీ మారుతున్న ప్రపంచంలో చోటుచేసుకుంటున్న పరిస్థితులు' అని కెనడాను ఉద్దేశిస్తూ భారత విదేశాంగ మంత్రి చురకలు అంటించారు. 1945 తర్వాత ప్రపంచంపై పాశ్చాత్య దేశాల ప్రభావం ఎక్కువగా ఉండేదన్న జైశంకర్.. గడిచిన 20-25 ఏళ్లలో పరిస్థితుల్లో మార్పు వచ్చిందన్నారు.

# నంద్యాల పిటిషన్ కొట్టేయండి

## ఎపి హైకోర్టులో అల్లు అర్జున్ పిటిషన్




**అమరావతి:** ఏపీ హైకోర్టులో సినీనటుడు అల్లు అర్జున్ పిటిషన్ దాఖలు చేశారు. ఎన్నికల సమయంలో నంద్యాలలో తనపై నమోదైన కేసును క్వాష్ చేయాలని ఆయన కోరారు. సెక్షన్ 144, పోలీస్ యాక్ట్ 30 అమల్లో ఉండగా అనుమతి లేకుండా జనసమీకరణ చేపట్టారంటూ అల్లు అర్జున్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు
విచారణకు స్వీకరించింది. ఎన్నికల సమయంలో నంద్యాలలో పర్యటించిన అల్లు అర్జున్ పై ఈసీ ఆదేశాల మేరకు కేసు నమోదు అయింది. ఆ కేసును కొట్టి వేయాలంటూ అల్లు అర్జున్ ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాను ఎన్నికల ప్రచారం కోసం వెళ్లలేదని తన స్నేహితుడ్ని కలవడానికి మాత్రమే వెళ్లానని ఆయన అంటున్నారు. ఏపీలో ఎన్నికల ప్రచారం చివరి దశకు వచ్చిన సమయంలో అల్లు అర్జున్ తన స్నేహితుడు అయిన నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రారెడ్డికి మద్దతుగా నంద్యాలలోని ఆయన ఇంటికి వెళ్లారు. ఎక్కడా ఎన్నికల ప్రచారం చేయలేదు కానీ ఆయన ఇంటి వద్దకు పెద్ద ఎత్తున అభిమానులుతరలి వచ్చారు. నంద్యాల నుంచి పోటీ చేస్తున్న తన మిత్రుడు వైసీపీ అభ్యర్థి శిల్పా రవిని గెలిపించాలని.. ఆయనకు మద్దతుగానే వచ్చానని మీడియాకు చెప్పారు. భారీ సంఖ్యలో జనం రావడంతో ఎన్నికల సంఘం దాన్ని ఎన్నికల ప్రచారంలో భాగంగానే పరిగణించింది. అనుమతి లేకుండా జన సమీకరణ చేశారని స్థానిక ఆర్వో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా రవి, అల్లు అర్జున్ పై ఎన్నికల నిబంధనల ప్రకారం కేసు నమోదు చేశారు. ఓ వైపు మెగా ఫ్యామిలీ మొత్తం పవన్ కల్యాణ్ కు మద్దతుగా పిఠాపురం వెళ్తూంటే.. అల్లు అర్జున్ మాత్రం భిన్నంగా వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శిల్పా రవిచంద్రారెడ్డికి మద్దతుగా వెళ్లడం కూడా వివాదాస్పదమయింది. అయితే తన స్నేహితుల కోసం తాను ఎక్కడికైనా వెళ్తానని ఆయన ప్రకటించారు. ఈ కారణంగా మెగా కుటుంబంలో విబేధాలు కూడా వచ్చాయన్న ప్రచారం జరిగింది. ఎన్నికల సమయంలో నమోదు చేసిన కేసు కావడంతో కోర్టులో ఊరట దక్కే అవకాశాలు తక్కువేనని ఎన్నికల కేసుల నిపుణులు అంచనా వేస్తున్నారు. పోలీసులు అన్నీ పరిశీలించి కేసు నమోదు చేసి ఉంటారు కాబట్టి విచారణ ఎదుర్కోవాలని చెప్పే అవకాశం ఉందని అంటున్నారు. పోలీసులు వేసే కౌంటర్ ను బట్టి ఈ పిటిషన్ మెరిట్స్ ఉంటాయని అనుకోవచ్చు. అల్లు అర్జున్ ప్రచారం చేసినప్పటికీ నంద్యాల వైసీపి అభ్యర్థి శిల్పా రవిచంద్రారెడ్డి ఘోరపరాజయం పాలయ్యారు. వ్యక్తిగతంగా రాజకీయాలకు దూరంగా ఉండే అల్లు అర్జున్ స్నేహితుల్లో రాజకీయ నేతలు ఎక్కువగా ఉంటారు.తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి కూడా అల్లు అర్జున్ కు మంచి స్నేహితులు.

# గ్రూప్-1 పరీక్షల్లో జోక్యం చేసుకోలేం

**న్యూఢిల్లీ:** తెలంగాణ గ్రూప్-1 అభ్యర్థుల పిటిషన్‌పై జోక్యం చేసుకునేందుకు, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. హైకోర్టు తన మధ్యంతర ఉత్తర్వుల్లో అన్ని అంశాలూ స్పష్టంగా చెప్పిందని సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం తెలిపింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రాల్లో ఉన్నప్పుడు జోక్యం చేసుకోవడం సరికాదని పేర్కొంది. ఫలితాల విడుదలకు ముందే తుది విచారణ ముగించాలని హైకోర్టుకు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 29 రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తీర్పు వచ్చే వరకు పరీక్షలు వాయిదా వేయాలని కోరారు. జీవో 55నే అమలు చేయాలని కోరినా సీఎం పట్టించుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 8న జారీ చేసిన జీవో 29ని రద్దు చేయాలని గ్రూప్-1 అభ్యర్థులు కోరుతున్నారు. జనరల్ కేటగిరీలోని అభ్యర్థుల కంటే ఎక్కువ మార్కులు సాధించిన వారిని అన్‌రిజర్వుడుగానే పరిగణిస్తుండటం వల్ల దివ్యాంగ అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. వారికంటే ఎక్కువ మార్కులు వచ్చినా.. రిజర్వేషన్ కేటగిరీగానే పరిగణించి 1:50 కింద అభ్యర్థులను మెయిన్స్‌కు పిలవాలని కోరుతున్నారు. దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించిన వివాదం నేపథ్యంలో గ్రూప్-1 పరీక్షలు నిలిపివేయాలని కొందరు అభ్యర్థులు కోరగా.. హైకోర్టు నిరాకరించింది. నోటిఫికేషన్ రద్దు చేయాలన్న అభ్యర్థనను తిరస్కరించిన ఉన్నత న్యాయస్థానం.. నియామకాలు తుది తీర్పునకు లోబడి ఉంటాయని విచారణ వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీంతో సోమవారం నుంచి జరగాల్సిన
గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు లైన్ క్లియర్ అయింది. మరికొద్ది గంటల్లో పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రస్తుత దశలో పరీక్షల నిర్వహణలో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు న్యాయస్థానం నిరాకరించింది. ఈనెల 27వ తేదీ వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని టీజీపీఎస్సీ షెడ్యూల్ విడుదల చేసింది. పరీక్షల వాయిదాకు నిరాకరిస్తూ పిటిషన్‌ను తిరస్కరించడంతో దీంతో తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. తెలంగాణలో గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల కోసం టీజీపీఎస్సీ పూర్తి ఏర్పాట్లు చేసింది. అక్టోబర్ 21 నుంచి 27వ తేదీ వరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాల ఏర్పాటు చేశారు. హైదరాబాద్ జిల్లాలో 8, రంగారెడ్డి జిల్లాలో 11, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 పరీక్ష కేంద్రాలను టీజీపీఎస్సీ ఏర్పాటుచేసింది. అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీసు శాఖ తెలిపింది. పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారు. 2011 తర్వాత గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలిసారి ఈ పరీక్షలను నిర్వహిస్తున్నారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చినప్పటికీ అనివార్య కారణాలతో వాయిదాపడుతూ వచ్చింది. దీంతో ఎలాంటి లోపాలు లేకుండా పరీక్షల నిర్వహణకు టీజీపీఎస్సీ ఏర్పాట్లు చేసింది. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీలను ఏర్పాటు చేసింది. టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా సీసీ టీవీలను పర్యవేక్షించనుంది. పరీక్షల నిర్వహణలో ప్రతి షిఫ్ట్‌లో కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలను అధికారులు జారీచేశారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల
బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బందిని నియమించారు.

# ఆర్థిక ఇబ్బందుల్లో సమర్థ పనితీరు

**న్యూఢిల్లీ:**ప్రపంచం మొత్తం కొవిడ్, యుద్ధాలు, ఆర్థిక సంక్షోభాలతో ఇబ్బంది పడుతున్న వేళ కూడా మన దేశంలో 'భారత్ శతాబ్ది' గురించి ఆలోచిస్తున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఆయన 'ది ఎన్డీటీవీ వరల్డ్ సమ్మిట్'లో ప్రారంభోపన్యాసం చేశారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణంలా కనిపిస్తోందన్నారు. దేశం ప్రతి రంగంలో శరవేగంగా అభివృద్ధి చెందుతోందని అభివర్ణించారు. 'మా ప్రభుత్వం ఇప్పటికే 125 రోజులు పూర్తి చేసుకొంది. ఈ కాలంలో మా ప్రభుత్వ అనుభవాన్ని మీతో పంచుకుంటాను. పేదలకు 3 కోట్ల కొత్త పక్కా గృహాలు ఇచ్చాం. రూ.9 లక్షల కోట్ల ఇన్ఫ్రా ప్రాజెక్టులపై పని మొదలైంది. 15 వందేభారత్ రైళ్లు ప్రారంభించాం. 8 కొత్త ఎయిర్ పోర్టుల పనికి శ్రీకారం చుట్టాం. యువతకు రూ.2లక్షల కోట్ల రూపాయల ప్యాకేజీ ఇచ్చాం. రైతుల ఖాతాల్లో రూ.21 వేల కోట్లను బదిలీ చేశాం. 70 ఏళ్లు దాటిన వృద్ధులకు ఉచిత వైద్యానికి ఏర్పాట్లు చేశాం. 5 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థలు ఏర్పాటు చేశాం. స్టాక్‌మార్కెట్ సూచీల్లో దాదాపు 7 శాతం వృద్ధి నమోదైంది. విదేశీ మారకద్రవ్యం 700 బిలియన్ డాలర్లను దాటేసింది. నేను కేవలం 125 రోజుల్లో జరిగిందే చెబుతున్నాను. ఈ కాలంలో భారత్‌లో ప్రపంచం మూడు విషయాలు చర్చించడానికి వచ్చింది. టెలికామ్-డిజిటల్ ఫ్యూచర్‌పై అంతర్జాతీయ అసెంబ్లీ జరిగింది. గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్టివల్ నిర్వహించారు. గ్లోబల్ సెమీకండక్టర్ ఎకోసిస్టమ్‌పై సదస్సు జరిగింది. ఇవి భారత్ దిశ.. ప్రపంచం ఆశను తెలియజేస్తున్నాయి. ప్రపంచ భవిష్యత్తును భారత్ నిర్ణయిస్తుంది. మా ప్రభుత్వ మూడో విడత పాలనతో రేటింగ్ ఏజెన్సీలు దేశ వృద్ధిరేటును గణనీయంగా పెంచాయి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న దేశమని ప్రధాని మోదీ అభివర్ణించారు. పేదల కష్టాలు తమకు బాగా తెలుసన్నారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన సదస్సులో పాల్గొనడానికి వచ్చిన విదేశీ అతిథులను కలుసుకొన్నారు. రెండ్రోజుల పాటు జరగనున్న ఈ సదస్సులో యూకే మాజీ ప్రధాని డేవిడ్ కామరూన్, భూటాన్ ప్రధాని దాసో త్సేరింగ్ టోబ్గే, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, భారతీ ఎయిర్‌టెల్ ఛైర్మన్ సునీల్ మిత్తల్ తదితరులు పాల్గొననున్నారు.

# మంత్రి చేయల్సిన పనులేనా ఇవి?

జనగామ: కేంద్రమంత్రి అన్న ఇంగితం లేకుండా బండి సంజయ్ ఇష్టం వచ్చినట్లుగా రోడ్లపై ధర్నాలు చేయడమేమిటని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. బండి సంజయ్ కేంద్రమంత్రి అని మరిచిపోయి సిగ్గు లేకుండా నడిరోడ్లపై దాడులు చేస్తున్నారని.. జ్ఞానం ఉందా అంటూ విరుచుకుపడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా కృషి చేయాల్సింది పోయి రోడ్డు మీద కూర్చోవడం పద్ధతేనా అని నిలదీశారు. తెలంగాణ అభివృద్ధిపై బీఆర్ఎస్‌కు, బీజేపీకి ప్రేమ లేదని.. అధికారం కోసం పోటీపడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి చక్కగా పరిపాలిస్తున్నారని అన్న ఎమ్మెల్యే.. ఆర్థికపరమైన ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. ఏడు లక్షల కోట్ల అప్పులలో రాష్ట్రం ఉందన్నారు. వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, అభివృద్ధి కార్యక్రమాలకు మిగులుబాటు లేదని.. సర్దుబాటు చేసుకునే పరిస్థితి ఉందన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి మనందరం సపోర్టుగా నిలవాలన్నారు. ఆయన ధైర్యంగా ముందుకు వెళ్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ మాయమాటలు నమ్మితే నష్టపోతామన్నారు. బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోందని వ్యాఖ్యలు చేశారు. ఐదేండ్లలో కల్వకుంట్ల కుటుంబం దోపిడి చేసిందని ఆరోపించారు. 2014లో కేసీఆర్ కుటుంబం మొత్తం ఆస్తులు ఎంత.. ఇప్పుడు కేసీఆర్ ఆస్తులు ఎంత.. దమ్మuంటే ప్రజల ముందుకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. హరీష్ రావు నిజాయితీ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు సిగ్గుందా అంటూ మండిపడ్డారు. జనగామలో ప్రతాపరెడ్డి నాయకత్వంలో వచ్చే స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ఆకాంక్షించారు. 10 ఏళ్లలో ఒక్క డీఎస్సీ నిర్వహించని బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అమాయకులైన నిరుద్యోగులను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో హరీష్ రావు, కేటీఆర్‌లు.. బీజేపీ పార్టీలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటల రాజేందర్ ఒకరిపై ఒకరు పోటీ పడుతున్నారన్నారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై ముప్పేట దాడులు చేస్తున్నాయన్నారు. రేవంత్ రెడ్డి సంకల్పానికి ప్రతి ఒక్కరు అండగా నిలబడాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. శనివారంగ్రూప్-1 అభ్యర్థులు హైదరాబాద్‌లో నిర్వహించిన చలో సచివాలయం ముట్టడి ర్యాలీలో బండి సంజయ్ పాల్గొన్నారు. దాదాపు నాలుగు గంటల పాటు ఉద్రిక్తత మధ్య జరిగిన ర్యాలీలో బండి సంజయ్‌ని పోలీసులు అదుపులో తీసుకొని.. బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి తరలించారు. జీవో నెంబర్ 29ని రద్దు చేసి జీవో నెం 55ను అమలు చేయాలంటూ నిరుద్యోగులు ఆందోళన లకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వీరి నిరసనకు బండి సంజయ్ మద్దతు తెలిపారు. బండి సంజయ్‌తో పాటు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున అశోక్‌నగర్ చేరుకుని ఆందోళన చేస్తున్న అభ్యర్థులకు మద్దతు తెలుపుతూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. దీంతో వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని కేంద్రమంత్రిని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. చివరకు తెలుగు తల్లి్ ÷÷-లఓల్గ÷వర్ వద్ద బండిసంజయ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి కేంద్రమంత్రిని తరలించారు.

# తిరుమల లడ్డూలో కల్తీపై పవన్ వ్యాఖ్యలు

హైదరాబాద్: తిరుమల శ్రీవారి లడ్డూలో ఉపయోగించే కల్తీ నెయ్యి అంశం ఇంకా కాకరేపుతూనే ఉంది. పంది కొవ్వు ఉపయోగించారని తెలిసి శ్రీవారి భక్తులు ఆందోళనకు గురయ్యారు. తిరుపతి లడ్డూపై రాజకీయ నేతలు, పలువురు ప్రముఖులు కామెంట్స్ చేశారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా స్పందించారు. గత పాలక మండలి కల్తీ నెయ్యి ఉపయోగించిందని ఆరోపించారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో చాలా మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయి. ఇదే అంశంపై హైదరాబాద్‌కు చెందిన అడ్వకేట్ ఇమ్మనేని రామారావు సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.
భక్తులకే కాదు.. అయోధ్యలో రామ్ లల్లా ప్రాణప్రతిష్ఠ కార్యక్రమానికి కూడా తిరుపతి లడ్డూ పంపించారని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పవన్ చేసిన కామెంట్లతో హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయి. తిరుమల లడ్డూ తయారీ కోసం జంతువులు కొవ్వు కలిపారని అనడం దారుణం. ఆ ఆరోపణలకు సంబంధించి ఫొటోలు, వీడియోలను కోర్టు ముందు ఉంచాం. లడ్డూ గురించి పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలను ప్రసారం చేసిన యూట్యూబ్ చానెళ్ల నుంచి ఆ కామెంట్లను తొలగించాలి అని' పిటిషనర్ సిటీ సివిల్ కోర్టులో వేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. తిరుమల లడ్డూకు సంబంధించి ఇమ్మనేని రామారావు
వేసిన పిటిషన్‌ను ధర్మాసనం విచారణకు స్వీకరించింది. వచ్చే నెల 22వ తేదీన కోర్టుకు వ్యక్తిగతంగా హాజరు కావాలని సమన్లు జారీచేసింది. ఈ అంశంపై పవన్ కల్యాణ్ స్పందించాల్సి ఉంది.

# జీవో 29 రద్దు చేయాలి.

## - బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 21:**

జీవో 29 రద్దు చేయాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ అన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ జీవో 29 రద్దు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ అవసరం లేదని, 42 రిజర్వేషన్ కల్పించాలని, సమగ్ర కులగణన వెంటనే పూర్తి చేయాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు బీసీలను ఐక్యం చేయాలని కోరారు. ఈ



కార్యక్రమంలో భాగంగా పలువురు జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులకు పదవుల నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ పోతనకర్ లక్ష్మీనారాయణ, గౌరవాధ్యక్షులు బొబ్బిలి నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి, ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రేవంత్, జిల్లా అధికార ప్రతినిధి అమంద్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పబ్బం కోసం విమర్శలు !

తెలంగాణ, ఆంధ్రాలో విపక్షంలో ఉన్న బిఆర్ఎస్, వైకాపాలు తమది ..ఒక్కటే రాగం అన్న చందంగా విమర్శలతో కాలం గడుపుతున్నారు. అప్పుడే కొంపలు అంటుకు పోయాయని, తాము ఉంటే అంటుకునేవి కావన్న రీతిలో గగ్గోలు పెడుతున్నారు. విమర్శలకు హద్దులు ఉండవన్న రీతిలో రెండు పార్టీల నేతలు రోజూ ఏదో ఒక అంశం తీసుకుని పదేపదే విమర్శలు చేస్తున్నారు. ఎంతగా అంటే ఒకరోజు మీడియాతో మాట్లాడడం, మరుసటి రోజు దానినే ట్విట్టర్ ద్వారా వల్లించడం, తరవాతి రోజు దానిపై సొంత పత్రికల్లో కథనాలు రాయించడం అలవాటు చేసుకున్నారు. నవ్విపోదురు గాక నాకేంటన్న చందంగా ..గత పాపాలను ప్రజలు మరచి పోవాలన్న ఏకైక లక్ష్యంతో జంకూగొంకూ లేకుండా విమర్శలతో కాలం గడిపేస్తున్నారు. ఎపిలో జగన్, తెలంగాణలో కెటిఆర్, హరీష్ రావులు ఈ అబద్దాల ప్రచారంలో ఆరితేరారు. అధికారంలో ఉన్నప్పుడు వివిధ మార్గాల్లో సొంత ఆదాయం పెంచుకున్న వీరు ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్న చంద్రబాబు ను, రేవంత్‌ను అడ్డగోలుగా దోచుకుంటున్నారని గగ్గోలు పెడుతున్నారు. అధికారమంటే దోచుకోవడమే అన్న చందంగా ఐదేళ్లు జగన్, పదేళ్లు బిఆర్ఎస్ నేతలు దోచుకున్నది ప్రజలు మరచి పోలేదు. ప్రభుత్వ వనరులను,ఖజానాను కొల్లగొట్టి తమ సొంత వనరులు సమకూర్చుకున్న నేతలుగా చరిత్రలో వీరు నిలిచి పోయారు. అసలు ఎపి విభజన జరిగిందే వీరి ఆదాయాలు పెంచడానికి అన్న చందంగా రాష్ట్రాల తీరు మారింది. అప్పులతో కుదేలు చేశారు. జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితికి తీసుకుని వచ్చారు. ఎపిలో లిక్కర్ పాలసీతో నాసిరకం మద్యం సరఫరా చేసిన జగన్ అడ్డంగా దోచుకున్నారు. నీతి, నిజాయితీ, విలువలు, విశ్వసనీయత వంటి మాటలు వల్లెవేస్తూ..గతమంతా బంగారు మయం చేశామని ఈ నేతలు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రయోజనాలను గాలికి వదిలేసిన వైకాపా, బిఆర్ఎస్ నేతలు ఇప్పుడు ప్రజలపై వల్లమాలిన ప్రేమను ఒలకబోస్తున్నారు. జర్నలిస్టులంటే అయ్యో అంటూ రాగాలు తీస్తున్నారు. ప్రజలను ఛీదరించుకునే స్థాయికి దిగజార్చి, వారిని కనీసం దరిచేరకుండా పాలన చేసి, సిఎం కలవాల్సిన అవసర మేముందని దబాయింపు మటలు మాట్లాడిని నేతలు ఇప్పుడు ప్రజలపై ఎక్కడ లేని ప్రేమను ఒలక బోస్తున్నారు. మల్లన్నసాగర్‌లో ప్రజల జీవితాను ముంచేసిన కెసిఆర్ బృందం ఇప్పుడు మూసీ మురికి బాధితుల కోసం మొసలి కన్నీరు కారుస్తున్నారు. దోచుకోవడమే పాలన అన్నచందంగా సాగిన వీరి ఆగడాలను భరించలేకే ప్రజలు అధికారం నుంచి దించేశారు. సంక్షేమం పేరిట ప్రజలకు డబ్బు పందేరాలు సాగించి, అదే అభివృద్ధి అని నమ్మించి ఎన్నికల్లో ఓటమి పాలైనా వీరికి జ్ఞానోదయం కలగడం లేదు. ఆనాడు దూరం పెట్టిన ప్రజలపై ఇప్పుడు ఎక్కడలేని మమకారం పుట్టుకొస్తోంది. ఓటమి ఎందుకు ఎదురైందో తెలుసుకునే ప్రయత్నం చేయకపోవడం ఆత్మవంచన చేసుకోవడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షంలో కూర్చోవడానికి కూడా సిద్ధంగా లేని నేతలు.. ముఖ్యమంత్రిగా మాత్రమే ఉండాలనుకుంటున్న నేతలను ప్రజలు సమయం చూసి వాతలు పెట్టారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష నేత చంద్రబాబు హైదరాబాద్‌లో నివసించడమేమిటని ప్రశ్నించిన జగన్ ఇప్పుడు తాను బెంగళూరులోని ప్యాలెస్‌లో ఎందుకు సేదదీరుతున్నారో చెప్పాలి. అలాగే అసెంబ్లీకి రాని, ప్రజల సమస్యలను పట్టించుకోని ఫామ్‌హౌజ్ కే పరిమితమైన కెసిఆర్ విపక్షనేతగా ఉండాలా అన్నది కూడా ప్రజలు ఆలోచించాలి. ఇలాంటి వారిలో పరివర్తన వస్తుందని, రావాలనుకోవడం అమాయకత్వమే అవుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చెయ్యాల్సిన దురాగతాలన్నీ చేసి ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి, పత్రికా స్వేచ్ఛ గురించి, పోలీసుల వేధింపుల గురించి మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది. ఇది చాలదన్నట్లు ఇప్పటి కిప్పుడు ఎన్నికలు జరిగితే తమదే అధికారం అని బిఆర్ఎస్ తమ బాకా పత్రికలో కథనాలు రాయించు కుంటోంది. తెలంగాణలోమూసీ మురికి వదలకూడదు. అక్రమంగా రైతుబంధును అమలు చేసిన తీరును అడ్డుకోరాదు. అక్రమంగా బతుకమ్మ చీరల పేరుతో జరిగిన అన్యాయాలను నిలదీయరాదు. నిరుద్యోగులకు టోపీ పెట్టిన వైనాన్ని నిలదీయరాదు. మిష్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం, ధరణి అవినీతుల గురించి మాట్లారాదు. నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన జరగాలని ఆకాక్షించి గ్రూప్ పరీక్షలు నిర్వహిస్తే వాటిని అడ్డుకోవడం అలవాటు చేసుకున్నారు. రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే ముఠాలు తయారయ్యాయి.

# పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి.

## - జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్.









**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 21:**

విధి నిర్వహణలో పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివని జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడు గ్రౌండ్ లో సోమవారం పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. విధి నిర్వాహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, దేశ రక్షణలో బి.ఎస్.ఎఫ్., సి.ఆర్.పి.ఎఫ్ పోలీసు రక్షణ దళాలు దేశ, సమాజ రక్షణకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక మనందరి సంరక్షణకు పాటుపడుతున్నారని అన్నారు. ఎండ, వాన లెక్కచేయకుండా సరిహద్దుల వెంట గస్తీ కాస్తూ, మనందరి రక్షణ కల్పిస్తున్న పోలీసులు వారి నిర్వహించే వృత్తి చాలా గొప్పదని పేర్కొన్నారు. అటువంటి వృత్తి లో అమరులైన పోలీసులను స్మరించు కోవటం స్మరించుకోవటం మనందరి కర్తవ్యం అని అన్నారు.అనంతరం నిజామాబాద్ అదనపు పోలీస్ కమీషనర్ బి. కోటేశ్వర రావు మాట్లాడుతూ, ప్రతీ పోలీస్ తమ విధి నిర్వహణలో కర్తవ్యం కోసం ముందుంటారని, 1959 అక్టోబర్ 21న విధి నిర్వహణలో ఉన్న 10 మంది సి.ఆర్.పి.యఫ్ సిబ్బంది లడక్ లోని అక్సాయ్ చిన్ వద్ద చైనా ఎదురు దాడిలో ప్రాణాలు అర్పించడంతో అప్పటి నుండి ప్రతి సంవత్సరం పోలీసు అమరవీరుల సంస్మరణ దినం జరుపుకోవడం జరుగుతున్నదని వివరించారు. ఈ సంవత్సరం కాలంలో దేశ వ్యాప్తంగా 214 పోలీస్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారని, మన తెలంగాణ రాష్ట్రం పరిధిలోని నిజామాబాద్ ఆర్మూర్, బోధన్ డివిజన్లలో 1986 సం?నుండి నేటి వరకు 19 మంది పోలీసు అధికారులు తమ ప్రాణాలను కోల్పోయారని తెలిపారు. ఈ కార్యాక్రమంలో అదనపు కమీషనర్ ( లా అండ్ ఆర్డర్ ) జి. బస్వారెడ్డి, స్పెషల్ బ్రాంచ్, సి.సి.ఆర్.బి, సి.సి.ఎస్, ఆర్మ్డ్ రిజర్వు ఎ.సి.పిలు, శ్రీనివాస రావు, రవిందర్ రెడ్డి, నాగేంద్రచారీ, నాగయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నగరానికి రూ" 100 కోట్ల నిధులు విడుదల చేయాలి.

### అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్.

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 21:**



నగర అభివృద్ధికి, సుదరీకరణకు ప్రభుత్వం వెంటనే 100 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయాలని అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ డిమాండ్ చేశారు. నగరంలోని 22, 23 డివిజన్లో సీసీ, బీటీ రోడ్డు నిర్మాణ పనులకు అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త, నగర మేయర్ నీతూ కిరణ్ తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, 23వ డివిజన్ కు స్పెషల్ ఫండ్ 11.5 లక్షలు, జనరల్ ఫండ్ 10 లక్షలు, పట్టణ ప్రగతి ధ్వరా 10 లక్షల నిధులతో హనుమాన్ నగర్, పద్మనగర్ లో సీసీ రోడ్, బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందూర్ నగర అభివృద్ధిపై ప్రతేక దృష్టి పెట్టాలని, నగర అభివృద్ధికి, సుందరికరణకు స్పెషల్ ఫండ్ ద్వారా నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ కమిషన్ బకాయి నిధులు చెల్లించి, నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని అన్నారు.



**విశ్వశాంతి యాజమాన్యంకు అభినందనలు.**

23, 24 డివిజన్ ను కలిపే రోడ్ నిర్మాణానికి విశ్వశాంతి యాజమాన్యం రోజరాణి 300 గజాలు ఉచితంగా ఇవ్వడం సంతోషం అని, నగర అభివృద్ధిలో భాగస్వామ్యం అయినా విశ్వశాంతి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. అలాగే 22వ డివిజన్లో మహాలక్ష్మి నగర్ లో జనరల్ ఫండ్ 10 లక్షల నిధులతో సీసీ రోడ్ నిర్మాణాపనులకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో 23, 22వ డివిజన్ కార్పొరేటర్లు మల్లేష్ యాదవ్, పంచారెడ్డి లావణ్య, లింగం, బిజెపి నాయకులు నాగోళ్ళ లక్ష్మీనారాయణ, ప్రభాకర్, ఎర్రగుంట లక్ష్మణ్, హరీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలి.





**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 21**

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని పార్టీ శ్రేణులు తిప్పికొట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. రాజకీయ లబ్దికోసం గ్రూప్-1 అభ్యర్థులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. నగరంలో సోమవారం నుడా ఛైర్మన్‌గా కేశ వేణు బాధ్యతల స్వీకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో జూపల్లి మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ రైతు రుణమాఫీ, రైతు భరోసా, డబుల్ బెడ్‌రూం అంశాలపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని, పదేళ్ల పాలనలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పుల్లోకి నెట్టిందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ విజయం కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు.

**పార్టీని నమ్ముకుని ఉన్నందుకే కేశ వేణుకు పదవి.**

కేశ వేణు 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలోనే ఉండడం అభినందనీయమని, పార్టీని నమ్ముకుని ఉన్నందుకే నూడా పదవి దక్కిందని జూపల్లి అన్నారు. రాష్ట్రంలో



హైదరాబాద్, వరంగల్ తర్వాత అత్యంత పెద్ద జిల్లా నిజామాబాద్ అని, అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. అందుకు కేశ వేణు కృషి చేసి, ప్రజల మెప్పు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీపీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ, పీసీసీ ప్రచార కమిటీ ఛైర్మన్ మధుగౌడ్ యాష్కీ, కార్పొరేషన్ల ఛైర్మన్లు, ఈరవత్రి అనిల్, మానాల మోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి తో పాటు నాయకులు పాల్గొన్నారు.

**పార్టీ శ్రేణులకు మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు.**
**ఘనంగా నూడా ఛైర్మన్ గా కేశ వేణు బాధ్యతలు స్వీకరణ.**
**పాల్గొన్న పీపీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్అలీ తదితరులు.**

# కల్యాణలక్ష్మి" సకాలంలో మంజూరీ చేయాలి.

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు.**

**రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు.**

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, అక్టోబర్ 21**











జాప్యానికి తావులేకుండా అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు మంజూరు చేయాలని జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఎక్సయిజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో సోమవారం కల్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా విచ్చేయగా, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, శాసన మండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్, టి.జీవన్ రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొని 513 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ. లక్షా 116 చొప్పున మొత్తం రూ.5.13 కోట్ల పైచిలుకు విలువ కలిగిన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, నిరుపేద కుటుంబాలకు బాసటగా నిలవాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం కింద ఆడబిడ్డల పెళ్ళికి ఆర్ధిక సహాయం అందిస్తోందన్నారు. ఎలాంటి కాలయాపన జరగకుండా లబ్ధిదారులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకున్న నెల రోజుల వ్యవధిలోనే అర్హులైన వారికి షాదిముబారక్, కల్యాణలక్ష్మి పథకం కింద చెక్కులు అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ దరఖాస్తులు తిరస్కరిస్తే, అందుకు గల కారణాలను దరఖాస్తుదారుడికి తెలియజేయాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయకుండా వారికి సకాలంలో చెక్కులు మంజూరయ్యేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. నిజానికి గత ప్రభుత్వ బాధ్యతారాహిత్య పాలన కారణంగా ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ 8 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, ప్రతీ నెలా వడ్డీ రూపేణా రూ. 6 వేల కోట్లను ప్రభుత్వ ఖజానా నుండి చెల్లించాల్సి వస్తోందని మంత్రి జూపల్లి ఆక్షేపించారు. అయినప్పటికీ ఎనలేని ఆర్ధికభారాన్ని సైతం భరిస్తూ తమ ప్రభుత్వం విద్య, వైద్యం, సంక్షేమాభివృద్ధి రంగాలకు పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని, అవసరమైతే ఇతర శాఖల సహకారం తీసుకోవాలని అధికారులకు సూచించారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజ్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను మంజూరు చేయించేలా, 20, 21 ప్యాకేజీల పనులను పూర్తి చేయించేందుకు చొరవ చూపుతానని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు వేదికగా ఉన్న రాజీవ్ గాంధీ ఆడిటోరియం ఆధునికీకరణకు రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు మంత్రి జూపల్లి ప్రకటించారు.

**త్వరలోనే ప్రభుత్వం తీపి కబురు**

ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ, 2007 వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్ రెడ్డితో కలిసి తన ఆధ్వర్యంలో రాష్ట్రంలో తొలిసారిగా నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు చేయూతను అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని గుర్తు చేసుకున్నారు. ఈ తోడ్పాటు క్రమక్రమంగా పెరుగుతూ, ప్రస్తుతం షాదిముబారక్, కల్యాణలక్ష్మి కింద లక్షా 116 రూపాయల చొప్పున లబ్ధిదారులకు తోడ్పాటును అందించడం జరుగుతోందన్నారు. భవిష్యత్తులో ఈ మొత్తాన్ని మరింతగా పెరిగే అవకాశాలు ఉన్నాయని, త్వరలోనే ప్రభుత్వం తీపి కబురు అందజేస్తుందని తెలిపారు.

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన.**

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో పయనింపజేసేందుకు పార్టీలకు అతీతంగా పని చేద్దామని పిలుపునిచ్చారు.

**నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలి.**

అర్బన్ శాసన సభ్యులు ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, నిర్లక్ష్యానికి గురైన నిజామాబాద్ నగర అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రిని కోరారు.

రాజకీయాలకు అతీతంగా నగర ప్రగతికి సమిష్టిగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి, రాష్ట్ర సహకార సంఘాల చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోర్టులలో మౌళిక సదుపాయాలే ముఖ్యం.





**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు కాసోజు సురేందర్, లక్ష్మినారాయణ అలిశెట్టి, వినోద్ కుమార్.**

**న్యాయాధికారుల కోసం గృహ వసతి నిర్మాణాలకు వర్చువల్ విధానంలో శంకుస్థాపన.**

**వేగుచుక్క న్యూస్, బోధన్, అక్టోబర్, 21:**





న్యాయస్థానాలలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలకు, న్యాయస్థానాలు మౌలిక వసతుల కల్పన ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు కాసోజు సురేందర్, లక్ష్మినారాయణ అలిశెట్టి, వినోద్ కుమార్ లు తెలిపారు. బోధన్ కోర్టు ప్రాంగణాలలో న్యాయాధికారుల కోసం నూతనంగా నిర్మించనున్న గృహ వసతి నిర్మాణాలకు వారు వర్చువల్ విధానంలో సోమవారం శంకుస్థాపన చేశారు. తొలుత నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల స్వాగతోపన్యాసం చేసిన అనంతరం హైకోర్టు న్యాయమూర్థులు న్యాయవాదులు, న్యాయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మిస్ట్రేషన్ జడ్జి జస్టిస్ కాసోజు సురేందర్ మాట్లాడుతూ, నిజామాబాద్, బోధన్ కోర్టుల ప్రాంగణాలలో న్యాయాధికాలుకు అదే ప్రాంగణాలలో అందుబాటులో ఉండే విదంగా గృహ సముదాయాలకు శంకుస్థాపనకు శ్రీకారం చుట్టడం మౌలిక వసతుల కల్పనలో ఒకమెట్టుగా ఆయన అభివర్ణించారు. నిజామాబాద్ జిల్లా కోర్టు ప్రాంగణంలో లిఫ్ట్ ను పునర్నిర్మాణంకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ లక్ష్మీ నారాయణ అలిశెట్టి మాట్లాడుతూ కోర్టు సముదాయాలలోనే న్యాయాధికాలుకు క్వార్టర్స్ ఉండడం మూలంగా త్వరితగతిన వారు కోర్టు విధులకు చేరుకోగలరని అన్నారు. దీని వలన దూర భారం తగ్గి కోర్టు విధులలో న్యాయాధికాలు నిమగ్నం కాగలుగుతారని ఆయన పేర్కొన్నారు. కోర్టు సముదాయాలలో న్యాయాధికాలుక గృహ వసతి కల్పించడం వలన భద్రతపరమైన సమస్యలు ఉండవని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ అన్నారు. పూరాతన క్వార్టర్స్ స్థానంలో నూతనమైనవి ఆధునిక పద్దతిలో నిర్మాణం చేయాలని ఆయన రోడ్డు భవనాల శాఖ అధికారులకు సూచించారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ, దీర్ఘకాలంగా శిథిలావస్థకు చేరిన ఓల్డ్ క్వార్టర్స్ స్థానంలో నూతనమైన క్వార్టర్ నిర్మించుకోబోవడం శుభసూచకమని అన్నారు. లిఫ్ట్ లను మంజూరు చేసిన హైకోర్టు న్యాయమూర్థులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఓల్డ్ విద్యాశాఖ కార్యాలయ స్థలాన్ని జిల్లాకోర్టు అవసరాలకు కేటాయించే విదంగా విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల మాట్లాడుతూ, జిల్లాలో విధులు నిర్వహిస్తున్న న్యాయాధికాలుకు సౌలభ్యకరంగా ఉండే విదంగా న్యాయాధికాల నూతన భవన నిర్మాణాలు ఉంటాయని ఆశించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జిలు కనక దుర్గ, శ్రీనివాస్, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు కుష్బూ,గోపికృష్ణ,చైతన్య, బార ప్రధా కార్యదర్శి వసంథ్ రావు, ఉపాధ్యాక్షుడు రాజు, బార్ ప్రతినిధులు దీపక్, శ్రీకాంత్, సురేష్, కవిత, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ రెడ్డి, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేధార్, సీనియర్ న్యాయవాదులు మధుసూదన్ రావు,

ఆకుల రమేష్, ఆశా నారాయణ, మానిక్ రాజు రవిప్రసాద్ బాను తదితరులు పాల్గొన్నారు.

## మధుగౌడ్ కు వర్సిటీ లెక్చరర్ల వినతి.

**కాంట్రాక్టు చేయాలని వేడుకోలు**

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 21:**



కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ, తెలంగాణ ఉద్యమ గొంతుక మధు గౌడ్ యాష్కినీ సోమవారం తెలంగాణ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్లు కలిశారు. నుడా చైర్మన్ కేశ వేణు ప్రమాణ స్వీకారం కోసం జిల్లా కేంద్రానికి సోమవారం వచ్చిన ఆయనను పార్ట్ టైం లెక్చరర్లు కలిసి, తమ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. చాలీ చాలని వేతనాలతో జీవనం కష్టంగా మారిందని ఆవేదన చెందారు. తెలంగాణ ఉద్యమంలో తాము ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మధు గౌడ్ మాట్లాడుతూ.. వర్సిటీ పార్ట్ టైం లెక్చరర్లకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఉన్నత విద్యా శాఖ ముఖ్య కార్యదర్శితో మాట్లాడి, సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని భరోసా కల్పించారు. ఈ మేరకు లెక్చరర్స్ సంఘ ప్రతినిధులను వచ్చే గురువారం హైదరాబాద్ రావాల్సిందిగా సూచించారు. దీంతో సంఘం నాయకులు మాజీ ఎంపీ మధు గౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ మొర ఆలకించి, సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చి, భోజన వసతి కల్పించి, తమకు అండగా నిలిచిన మధు యాష్కీకి రుణపడి ఉంటామని లెక్చరర్స్ తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పార్ట్ టైం లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ ప్రసన్న, ఉపాధ్యక్షురాలు అరిగెల హరిత, కోశాధికారి గంగాధర్, నాయకులు పాల్గొన్నారు.

## తెయూలో కొత్త కోర్సులు తేవడానికి కృషి.

**- వీసీ.యాదగిరిరావు.**

**వేగుచుక్క న్యూస్:**





తెలంగాణ యూనివర్సిటీలో నూతన కోర్సులను, ప్రభుత్వ ఇంజనీర్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని వీసీ యాదగిరిరావు తెలిపారు. వీసీగా పదవీ సోమవారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ, న్యాక్ గుర్తింపు కోసం వర్సిటీలో సౌకర్యాలు మెరుగుపరుస్తామన్నారు. యూనివర్సిటీ పరిధిలోకి మెదక్, ఆదిలాబాద్ జిల్లాలను చేర్చే ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. అనంతరం తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్, కాంట్రాక్ట్ టీచర్స్ అసోసియేషన్, పార్ట్ టైం టీచర్స్ అసోసియేషన్, అఫ్లియేటెడ్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్, నాన్- టీచింగ్ అసోసియేషన్, అవుట్ సోర్సింగ్ అసోసియేషన్ తదితరుల ఆధ్వర్యంలో వీసీని ఘనంగా సన్మానించారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 21**

: విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు సోమవారం జిల్లా కేంద్రంలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, ఎస్పీ సింధు శర్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







